# గిరిజన గ్రామాల్లో వెల్లివిరిసిన సేవా గుణం





**ములుగు జిల్లా(శుభోదయం న్యూస్):**

700 మంది విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ నూగురు వెంకటాపురం మారుమూల గిరిజన గ్రామాల్లోని విద్యార్థులకు బాసటగా నిలుస్తూ గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బిషప్ జాకబు తన ఉదారతను చాటుకున్నారు. నూతన సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకుని ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని పలు గ్రామాల్లో సుమారు 700 మంది విద్యార్థులకు ఉచితంగా దుప్పట్లు మరియు ఇతర నిత్యావసర సామగ్రిని బుధవారం పంపిణీ చేశారు. టేకులబోరు, జి జెల్లా కాలనీ, మంగవాయ, ముక్కునూరుపాలెం, రామచంద్రపురం, ఆలుబాకా, ముర్రవానిగూడెం, బర్రెబొంద, ఏదిర తదితర గ్రామాల్లో ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. జి ఎస్ ఎస్ చర్ల ఏరియా నాయకులు పాస్టర్ పున్నం సొలొమోను అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాత్రపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ బొగ్గుల పుష్ప ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు సామగ్రిని అందజేశారు.ఈ సేవా కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం విజయలక్ష్మి,టేకులబోరు హెచ్ ఎం శాంతి ముక్కునూరు పాలెం ప్రశాంతి టీచర్ తాటి సప్న ఇంచార్జ్ టీచర్ వీరితో పాటు జి ఎస్ ఎస్ ప్రతినిధులు మురళి రెడ్డి, రాము, పాఠశాల సిబ్బంది కవిత, సరస్వతి మరియు ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.చలి తీవ్రత ఎక్కువగా ఉన్న ఈ సమయంలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయడం పట్ల స్థానికులు మరియు ఉపాధ్యాయులు గ్రేస్ సర్వీస్ సొసైటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటువంటి సేవా కార్యక్రమాలుసంస్థ ప్రతినిధులు మురళీకృష్ణారెడ్డి, రాము, సతీష్, చైల్డ్ కేర్ సెంటర్ సిబ్బంది ముర్రం రాజేష్, సొలోమోన్, జయరాజు, రామ్మూర్తి, యోసేపు, బాబు, సుధాకర్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడతాయని సర్పంచ్ కొనియాడారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాలు అమలు చేయాలి

**: గొండ్వాన సంక్షేమ పరిషత్ డిమాండ్**

**ములుగు జిల్లా(శుభోదయం న్యూస్):**

వెంకటాపురం మండలంలో ఎల్టీఆర్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆదేశాలను రెవెన్యూ మరియు పంచాయతీ అధికారులు తూచా తప్పకుండా పాటించాలని గొండ్వాన సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవన ఆవరణలో జి.ఎస్.పి మండల నాయకులు పర్శిక అనిల్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పూనెం ప్రతాప్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.వెంకటాపురం మండల కేంద్రంలో 1/70 ఎల్టీఆర్ చట్టాన్ని ఉల్లంఘిస్తూ గిరిజనేతరులు 'గ్రామ కంఠం' భూములను అక్రమంగా క్రయవిక్రయాలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమాలపై గత సోమవారం గొండ్వాన సంక్షేమ పరిషత్ పత్రికా ప్రకటన విడుదల చేయగా, దానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తక్షణమే స్పందించారని అక్రమాలను అరికట్టాలని రెవెన్యూ శాఖకు ఆదేశాలు జారీ చేయడం పట్ల ప్రతాప్ కలెక్టరుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కలెక్టర్ ఆదేశాలను క్షేత్రస్థాయిలో మండల రెవెన్యూ అధికారి మరియు పంచాయతీ అధికారులు కఠినంగా అమలు చేయాలని ఆయన కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల హక్కులను కాపాడటంలో అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో జి.ఎస్.పి నాయకులు పూనెం ప్రవీణ్, సాగర్, దిలీప్, వెంకటేష్ మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.



## బుద్ధవనం ని సందర్శించిన జెన్కో డైరెక్టర్

**నాగార్జునసాగర్(శుభోదయం న్యూస్):**



నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని బుధవారం తెలంగాణ జెన్కో హెచ్ ఆర్ డైరెక్టర్ ఎస్ యు కుమార్రాజు జెన్కో అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధవనం లోని పలు విభాగాలను సందర్శించారు. వీరికి బుద్ధ వనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన,ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు బుద్ధవనం బ్రోచర్లతో,బుద్ధవనం కండువాలతో సత్కరించారు. అనంతరం వీరు మహాస్తుపం సమావేశ మందిరంలో బుద్ధ వనం విశేషాలను తెలియజేసే లఘు చిత్రాన్ని వీక్షించారు.వీరితోపాటు జెన్కో చీఫ్ ఇంజనీర్ మంగేష్ కుమార్,జెన్కో అధికారులు రఘురాం,వెంకట సత్య శివకుమార్ తదితరులు ఉన్నారు.

## శ్రీ చైతన్య హైస్కూల్ గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు




**పెద్దపెల్లి జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ (శుభోదయం న్యూస్):**

గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని స్థానిక సంజయ్ గాంధీనగర్ లో గల శ్రీ చైతన్య హై స్కూల్ గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్ లో ముందస్తుగా సంక్రాంతి సంబరాల వేడుకలను ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ బీసీ ప్రజా సంఘం రామగుండం అధ్యక్షులు పొలవేణి నరేష్ మరియు ఉపాధ్యక్షులు గర్వందుల శ్రీకాంత్ గౌడ్ కార్యదర్శి కూసం చరణ్ తేజ ముఖ్య అతిథులుగా విచ్చేసి పండగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి అంటే కేవలం పండగ మాత్రమే కాదని ప్రేమానురాగాలను, అనుబంధాలను బలపరిచే పర్వదినమని, మన భారతదేశం విభిన్న సంస్కృతులకు సాంప్రదాయాలకు పుట్టినిల్లు కాబట్టి వాటిని నేటి తరాలకు అందించటానికి పాఠశాల యాజమాన్యం ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేసినందుకు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.అనంతరం వారి సౌజన్యంతో ముగ్గుల పోటీలను నిర్వహించి, బహుమతులను ప్రదానం చేశారు. పాఠశాల ప్రాంగణమంతా భోగి మంటలు, రంగవల్లులు, పతంగుల ఎగురవేయడం, వివిధ నృత్య ప్రదర్శనలతో, రకరకాల కార్యక్రమాలతో మారుమ్రోగిపోయింది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రవి వర్మ గారు, అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రావణి, ఏవో సందీప్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సెంట్రల్ గవర్నమెంట్ స్టాండింగ్ కౌన్సిల్ నియామకం మరియు సన్మానం

**రామగుండం మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):**



రాబోయే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నిల్లో బార్ కౌన్సిల్ సభ్యులు గా పోటీ చేస్తున్న గౌరవ శ్రీ గోకుల్ రామారావ్, వారి అభ్యర్థిత్వ మద్దతు కోరడం కోసం గోదావరిఖని బార్ అసోసియేషన్ కి రావటం జరిగింది. అదే విధంగా సెంట్రల్ గవర్నమెంట్ స్టాండింగ్ కౌన్సిల్ గా నియమితులైన బలమూరి అమరేందర్ రావు ని, సిరిగ సంజయ్ కుమార్ ని, మహేశ్వరం రాగిణి ని, రాగం శ్రీధర్ ని సన్మానించి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## భారతి నగర్ డివిజన్‌లో 2026 డైరీ & నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**పటాన్చెరు : (శుభోదయం న్యూస్)**



పటాన్చెరు నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎం.ఐ.జి కాలనీలో గల సీనియర్ సిటిజన్స్ భవన్‌లో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ & రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2026 సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో ఆర్థికంగా వెనుకబడిన సుమారు 241 భేల్ రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అలాగే సీనియర్ సిటిజన్స్‌కు ఏవైనా సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి ఎల్లప్పుడూ తమవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం సీనియర్ సిటిజన్స్ భవన్ సమీపంలో కల్వర్ట్ మరియు సీసీ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన కొత్త ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ ఏఈ భాస్కర్ హాజరయ్యారు. ప్రజలకు సౌకర్యవంతమైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనులు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు వైకుంఠ రావు, జనరల్ సెక్రటరీ రామ రావు, వెంకట్ రెడ్డి, దేవేంద్ర చారీ, రాధాకృష్ణ, మోహన్, బ్రహ్మయ్య, రాజు, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మండల అఖిలపక్షం నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డిని కలిసి కిష్టారెడ్డిపేట్ డివిజన్ గా చేయాలని వినతి

**పటాన్చెరు (శుభోదయం న్యూస్):**



పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మండల అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ఇల్ల రాజు ముదిరాజ్ ఎమ్మెల్సీ అంజిరెడ్డిని కలిసి కిష్టారెడ్డిపేట్ డివిజన్ గా చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అమీన్పూర్ మున్సిపల్ ను రెండు డివిజన్లుగా విభజించడం జరిగింది దానిని మూడు డివిజనల్గా చేయాలని కోరుతూ కిష్టారెడ్డి పేట్ ను మరొక్క డివిజన్ చేయాలని ఎమ్మెల్సీ చిన్నమెయిల్ అంజిరెడ్డి గారిని అఖిలపక్ష నాయకులు కోరారు ఈ విషయం పైన ఎమ్మెల్సీ అంజి రెడ్డి గారు సానుకూలంగా స్పందిస్తూ ఇదివరకే అమీన్పూర్ మున్సిపాలిటీని నాలుగు డివిజనల్గా విభజించాలని జిహెచ్ఎంసి కమిషనర్ కి ఇదివరకే వినతిపత్రం అందజేశారు.అంతేకాకుండా ఇప్పుడూ కూడా కచ్చితంగా కిష్టారెడ్డిపేట్ ను డివిజను చేయడానికి నా పూర్తి సహకారం అందిస్తానని తప్పకుండా డివిజన్ ఏర్పాటు చేయడానికి మంత్రితో కమిషనర్ తో మాట్లాడి కిష్టారెడ్డిపేట్ ను డివిజన్ గా చేయడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వీళ్ళ రాజు ముదిరాజ్ అఖిలపక్ష నాయకులు ఈ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 'మన ప్రెస్ క్లబ్ మన బూర్గంపహాడ్' బ్రోచర్ ఆవిష్కరించిన బూర్గంపహాడ్ తహసిల్దార్

**పినపాక ప్రతినిధి - కృష్ణం రాజు (శుభోదయం న్యూస్):**



మండల పరిధిలోని 'మన ప్రెస్ క్లబ్ మన బూర్గంపహాడ్' బ్రోచర్ ను బూర్గంపహాడ్ తాసిల్దార్ కే ఆర్ కే వి ప్రసాద్ బుధవారం నాడు తహసిల్దార్ కార్యాలయం లో ఆవిష్కరించారు. ఇటీవల నూతనంగా 8 మంది సభ్యులతో కలిసి ఏర్పడిన 'మన ప్రెస్ క్లబ్.. మన బూర్గంపహాడ్' బూర్గంపహాడ్ తహసిల్దార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దానూరి శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీ మేకల జ్యోతి, ఉపాధ్యక్షులు కేసుపాక మహేష్, క్లబ్ సభ్యులు పసుపులేటి పులి రాజు, తోకల శివ, మేకల కృష్ణంరాజు, మిరియాల రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

